

కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు

# ప్రజాశ్రేయస్సు కోసం కలిసి పనిచేద్దాం

**● ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ● ఉప్పల్ ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ**

ఉప్పల్, జనవరి 2: ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను చేరేవిధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ మండల కార్యాలయ ఆవరణలో 92 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజాశ్రేయస్సు కోసం కలిసి పనిచేద్దామని, కాలనీవాసుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మీకు సేవకుడిగా పనిచేస్తానని, సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ తహసీల్దార్ వెంకటనర్సింహారెడ్డి, కార్పొరేటర్లు బన్నాల గీత, రజిత, కక్కిరేణి చేతన, సాయిజెన్ శేఖర్, ప్రభాకర్‌రెడ్డి, ప్రవీణ్, మహేందర్ పాల్గొన్నారు.

**ప్రజాపాలన దరఖాస్తుల అందజేత**

ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీల కోసం అర్హులైన ప్రజలు దరఖాస్తులు చేసుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. ఈ మేరకు ఉప్పల్‌లోని లక్ష్మినారాయణకాలనీలో ప్రజాపాలన నూతన కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు దరఖాస్తులను అందజేశారు. దరఖాస్తులు చేసేవారికి అధికారులు సహకరించాలని, సమస్యలు లేకుండా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

**వైద్య, ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే**

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను మంగళవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించారు. మల్లాపూర్ ప్రభుత్వ హాస్పిటల్‌ను వందపడకల దవాఖానగా అభివృద్ధిపర్చాలని, ఓల్డ్ మల్లాపూర్, నెహ్రూనగర్‌కాలనీ బాక్-3లో బస్తీదవాఖానల ఏర్పాటుతోపాటు నియోజకవర్గంలోని సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్, జెర్రిపోతుల ప్రభుదాస్, దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పల్ ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ**

రామంతాపూర్: ఉప్పల్ ప్రభుత్వ వైద్యశాలను మంగళవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమయపాలన పాటించని డాక్టర్‌పై అసహనం వ్యక్తం చేశారు. వైద్యశాలలో రోగులకు ఎలాంటి సేవలు అందిస్తున్నారో రోగులను అడిగి తెలుసుకున్నారు. సమయానికి రాని డాక్టర్లపై ఖచ్చితమైన చర్యలు తీసుకుంటామన్నారు.

**PUBLIC NOTICE**

It is hereby informed to all the General public that my client G.ANJI REDDY, S/o G.Yadagiri Reddy ,R/o. Kothapet, Hyderabad. decided to purchase the Schedule Property mentioned below from B.SRISAILAM, S/o Bhumaiah and also paid advance sale consideration to him.

If any person or persons having any claim, right, interest or whatsoever with regard to the Schedule Property, they may put forth their objections with valid documentary evidence within seven days from the date of this publication, failing which my client will proceed with getting executed the Sale Deed in his favour and any objections received thereafter shall not be entertained.

**SCHEDULE OF PROPERTY**

All that the Plot No.B-33, admeasuring 340 sq.yds in Sy.No.121, situated at Medipally Village, Peerzadiguda, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District bounded on: NORTH: Plot No.8, SOUTH: Plot No.32, EAST: 30 Feet Wide Road, WEST : Plot No.26 Hence, this public notice.

**Sd/- K.L.N.REDDY,**
**M.MURALIDHAR, G.KRISHNA**
ADVOCATES
H.No.11-13-23, Road No.1,
Alkapuri Colony,
Ramakrishna Puram,
Hyderabad-500 034.
Cell: 9848679558

**ప్రకటన**
**లాటైస్ హెల్త్‌కేర్ సొల్యూషన్స్ LLP**
**సెంట్రల్ గవర్నమెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, తెలంగాణ సమక్షంలో లిమిటెడ్ లయబిలిటీ పార్ట్‌నర్‌షిప్ యాక్ట్, 2008లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (3) మరియు లిమిటెడ్ లయబిలిటీ పార్ట్‌నర్ షిప్ రూల్స్, 2009లోని రూల్ 17 విషయంలో**
**మరియు**
**లిమిటెడ్ లయబిలిటీ పార్ట్‌నర్‌షిప్ యాక్ట్ 2008, సెక్షన్ 13(3) విషయంలో మరియు లాటైస్ హెల్త్‌కేర్ సొల్యూషన్స్ LLP విషయంలో నమోదిత కార్యాలయం ఫ్లాట్ నం.307, అర్క సత్య రెసిడెన్సీ ఫేజ్-1, కౌసల్య కాలనీ, బాచుపల్లి, మేడ్చల్ మల్కాజ్‌గిరి-500090 తెలంగాణ**
**....పిటీషనర్**

తెలంగాణ రాష్ట్రం నుండి కర్ణాటక రాష్ట్రానికి తమ నమోదిత కార్యాలయం మార్చుటకు అనుమతి కోరుతూ లిమిటెడ్ లయబిలిటీ పార్ట్‌నర్‌షిప్ యాక్ట్, 2008లోని సెక్షన్ 13(3) క్రింద రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, తెలంగాణ వారికి దరఖాస్తు చేయుటకు LLP ప్రతిపాదించిందని ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

LLP యొక్క నమోదిత కార్యాలయం ప్రతిపాదిత మార్పు ద్వారా ఎవరైనా వ్యక్తి ప్రయోజనం ప్రభావితమైనట్లయితే, పైన తెలిపిన చిరునామాలో పిటీషనర్ LLPకు తమ నమోదిత కార్యాలయానికి కాపీతో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి ఇరవై ఒక్క (21) రోజులలోగా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, తెలంగాణ వారికి వ్యతిరేకించుటకు కారణాలు మరియు అతని/ఆమె ప్రయోజన స్వభావం తెలిపే అఫిడవిట్ మద్దతుతో అతని/ఆమె అభ్యంతరాలను రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపవచ్చును లేదా పంపుటకు ఏర్పాటు చేయవచ్చు.

**సం/- లాటైస్ హెల్త్‌కేర్ సొల్యూషన్స్ LLP తరఫున**
**సందీప్ జువ్వాది**
**అధీకృత సంతకందారు**
**తేది: 30-12-2023**
**ప్రదేశం: హైదరాబాద్**
**చిరునామా: ఫ్లాట్ నం.307, అర్క సత్య రెసిడెన్సీ ఫేజ్-1, కౌసల్య కాలనీ, బాచుపల్లి, మేడ్చల్ మల్కాజ్‌గిరి హైదరాబాద్-500090. ఫోన్: 9849667678**



వాజ్‌పేయినగర్ వద్ద రైల్వే లెవల్ క్రాసింగ్ (రైల్వే గేటు)



రేల్ నిలయంలో జీఎం అరుణ్‌కుమార్ జైన్‌కు వినతపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి (ఫైల్)

# రైల్వే చక్రబంధంలో మల్కాజిగిరి ప్రజలు

**విముక్తి కల్పించడానికి ఇప్పటికే రైల్వే అధికారులతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి చర్చలు**

మల్కాజిగిరి, జనవరి 2: మల్కాజిగిరి నియోజకవర్గంలోని ప్రజలు రైల్వే చక్రబంధంలో ఇరుక్కుపోయారు. ఎటు వెల్లాలన్న చుట్టూ రైల్వే గేట్లు.. గేటు పడిన ప్రతిసారి ట్రాఫిక్ జామ్. ఉదయం విద్యార్థులు, ఉద్యోగులు సమయానికి వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలకు నుంచి విముక్తి కల్పించడానికి ఇప్పటికే ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సికింద్రాబాద్‌లోని రేల్ నిలయంలో రైల్వే జనరల్ మేనేజన్ అరుణ్‌కుమార్ జైన్‌ను కలసి రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద ఉన్న గేట్లను తెరవడంతో పాటు ఆర్‌యూబీలు, ఆర్ఓబీలను నిర్మించాలని కోరుతూ వినతి పత్రం అం దజేశారు. వాజ్‌పేయినగర్ వద్ద ఉన్న లెవల్ క్రాసింగ్ వద్ద ఆర్‌యూబీని నిర్మించడానికి ఆమోదించారని, అయితే ప్రాజెక్ట్ పెండింగ్‌లో ఉంది. సఫిల్‌గూడ రైల్వే గేటు మూసివేయడంతో లక్షలాది మంది వాహనదారులు, ప్రజలు ఆనంద్‌బాగ్ చౌరస్తా నుంచి చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుంది. లెవల్ క్రాసింగ్ 256 మల్కాజిగిరి అలైన్‌మెంట్ ప్లాన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించగా, బోర్డు వద్ద పెండింగ్‌లో ఉంది.

**రైల్వే అధికారులు సానుకూలం**

మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలకు రైల్వే చక్రబందం నుంచి విముక్తి కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే రైల్వే అధికారులతో ప్రాథమిక చర్యలు సంతృప్తికరంగా ముగిసాయి. వాజ్‌పేయినగర్ వద్ద ఆర్‌యూబీని రైల్వే శాఖ ఆమోదించింది. సాంకేతిక కారణాలతో పనులు ముందుకు సాగలేదు. ఆర్‌యూబీలు నిర్మించిన తర్వాత ఇరుపక్కల గేట్లను మూసివేయాలనే నిబంధన సిటీలో మినహాయింపు ఇవ్వాలని కోరాం. సఫిల్‌గూడ వద్ద మూసిన గేటును తెలిపించడానికి అధికారులు సానుకూలంగా స్పందించారు. – ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

# అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**● చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీదేవి**



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీదేవి

చర్లపల్లి, జనవరి 2: చర్లపల్లి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని నాగర్జుననగర్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మంగళవారం కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పలు ప్రాంతాల్లో చేపట్టిన పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా పనులను పరిశీలిస్తున్నామని, డివిజన్‌లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల సంక్షేమానికి జనవిజ్ఞాన వేదిక కృషి

**● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

చర్లపల్లి, జనవరి 2: విద్యార్థులతో పాటు అన్నివర్గాల సంక్షేమానికి 'జనవిజ్ఞాన వేదిక' చేస్తున్న కృషి హర్షణీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'జనవిజ్ఞాన వేదిక' చెకుముకి సైన్స్ సంబురాల గోడ పత్రికను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జిల్లా కమిటి ప్రతినిధులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగరాజు మాట్లాడుతూ.. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలల్లో పాఠశాల స్థాయి నుంచి జనవరి 19వ తేదీన, జనవరి 27న మండల స్థాయి, ఫిబ్రవరి 3వ తేదీన జిల్లా స్థాయి, ఫిబ్రవరి 9, 10, 11 వ తేదీల్లో రాష్ట్ర స్థాయి పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు నేమూరి మహేశ్‌గౌడ్, జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులుపాల్గొన్నారు.

## డ్రైనేజీలో కెమికల్ కలవడంతో..

చర్లపల్లి, జనవరి 2: చర్లపల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం భూగర్భ డ్రైనేజీలో కెమికల్ కలవడంతో మ్యాన్‌హోల్స్ పెద్ద ఎత్తున ఉప్పొంగాయి. డివిజన్‌లోని పారిశ్రామికవాడ పరిసర ప్రాంతాలైన ఆఫీసర్స్ కాలనీ, వెంకటరెడ్డినగర్, మధుసూదన్ రెడ్డినగర్, సమీప కాలనీవాసులు విషవాయువుల ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మల్కాజిగిరి, జనవరి 2: పీబీ కాలనీ 11కేవీ విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం 10 నుంచి 11 గంటల వరకు పీబీ కాలనీ, ఓల్డ్ సఫిల్‌గూడ, సుధానగర్, ద్వారకమయి కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కాప్రా సర్కిల్‌లో 39,960 దరఖాస్తులు

కాప్రా, జనవరి 2: ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణలో భాగంగా 'ప్రజాపాలన'లో కాప్రా సర్కిల్‌లో మంగళవారం నాటికి 39,960 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్లు కాప్రా, ఏఎస్‌రావునగర్, చర్లపల్లి, మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ, మల్లాపూర్, నాచారం డివిజన్ల పరిధిలో మంగళవారం 8711 దరఖాస్తులు వచ్చాయి. ఇతర సమస్యలు, పథకాలకు సంబంధించి 9035 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## రామతీర్థ అక్షింతల శోభాయాత్ర

నేరేడ్‌మెట్, జనవరి 2: నేరేడ్‌మెట్ డివిజన్‌లోని జీకేకాలనీ, సప్తగిరికాలనీలో అయోధ్యనుంచి వచ్చిన రామతీర్థ అక్షింతల కలశ శోభాయాత్రను మంగళశారం 'శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్టు' ఆధ్వర్యంలో నిర్వహించారు. శోభాయాత్రను మహిళలు, భక్తులు ఘనంగ స్వాగతం పలికి, కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో జీకే హన్మంతరావు, కాలనీవాసులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి



లబ్ధిదారులకు దరఖాస్తులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సునీత

నేరేడ్‌మెట్, జనవరి 2: 'ప్రజాపాలన' కార్యక్రమంలో ఎలాంటి పైరవీలు లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన 'ప్రజాపాలన' కార్యక్రమానికి కార్పొరేటర్ హాజరై కేంద్రాల్లో సౌకర్యాలు తెలుసుకోవడంతో పాటు లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలంచారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు దరఖాస్తులు నింపడంలో సహకరించాలని అధికారులకు ఆమె సూచించారు. అలాగే డివిజన్ పరిధిలోని న్యూ మిర్జాలగూడ విజయవినాయక ఆలయం మార్గంలో రూ.58 లక్షలతో కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను మంగళవారం అధికారులతో కలిసి కార్పొరేటర్ మేకల సునీత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్య, ఏఈ దివ్య జ్యోతి, నరేంద్ర, స్థానిక నాయకులు మేకల రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన 'జనుంపల్లి'



ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, మొక్కను అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గరిక సుధాకర్, వనంపల్లి గోపాల్‌రెడ్డి, వినీశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

– ఉప్పల్, జనవరి 2